www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం | తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -148 గురువారం 8 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

## తెలంగాణ అభివృద్ధి ప్రణాళికల్లో ప్రపంచ బ్యాంక్ భాగస్వామ్యం

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో ముఖ్యమంత్రి బృందం భేటీ



హైదరాబాద్,ఆగస్టు 7(ప్రజావినికిడి: తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంక్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ను రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ప్రధానంగా స్కిల్ డెవెలప్‌మెంట్, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, నెట్ జీరో సిటీ, ఆరోగ్య సంరక్షణ, డయాగ్నస్టిక్స్, హెల్త్ ప్రొఫైల్ రంగాల్లో భాగస్వామ్యానికి అవసరమైన సంప్రదింపులు జరిగాయి. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, విష్ణు వర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణం, జీవనోపాధి, నైపుణ్యాల వృద్ధి, ఉద్యోగాలు, ఆర్థిక సుస్థిరత తో పాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్నీఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తాము చేపట్టబోయే ప్రాజెక్టులన్నీ యుద్ధప్రాతిపదికన అమలు చేసి తీరుతామని ప్రకటించారు. అన్నింటిలోనూ అత్యంత పారదర్శకతను పాటిస్తామని స్పష్టం చేశారు.

## ఒలింపిక్‌లో వినేశ్ ఫోగాట్ పై వేటు

### స్వర్ణ/రజత పతక ఆశలు గల్లంతు

**వినేశ్ ఫోగాట్ అనర్హతపై ఐఓఏ చీఫ్ తో మాట్లాడిన ప్రధాని మోదీ**



ఆగస్టు 7(ప్రజావినికిడి: మహిళల రెజ్లింగ్ లో 50 కిలోల కేటగిరీలో స్వర్ణం కానీ, రజతం కానీ ఏదో ఒక పతకం తీసుకువస్తుందని స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ పై పెట్టుకున్న ఆశలు నిబంధనల కారణంగా ఆవిరయ్యాయి. నిర్దేశిత బరువు కంటే 100 గ్రాములు అధికంగా ఉందంటూ వినేశ్ ఫోగాట్ పై అనర్హత వేటు పడింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ సహా అందరూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, వినేశ్ అనర్హతపై ప్రధాని మోదీ భారత ఒలింపిక్ సంఘం (ఐఏఓ) చీఫ్ పీటీ ఉషతో ఫోన్ ద్వారా మాట్లాడారు. పారిస్ ఒలింపిక్స్ లో అసలేం జరిగింది? అంటూ పీటీ ఉషను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వినేశ్ ఫోగాట్ అనర్హతకు దారితీసిన అంశాలను పీటీ ఉష ప్రధానికి వివరించారు. వినేశ్ కు మనం ఏమైనా సాయపడగలమా? ఏమైనా మార్గాలు ఉన్నాయా? అని ప్రధాని అడిగారు. ఒకవేళ వినేశ్ కు ఉపయోగకరంగా ఉంటుంది అనుకుంటే, ఒలింపిక్స్ లో గట్టిగా నిరసన తెలపండి అంటూ పీటీ ఉషకు ప్రధాని మోదీ సూచించారు. వినేశ్ కు తమ పూర్తి మద్దతు ఉంటుంది అని స్పష్టం చేశారు.

## మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా



- పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా
- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
- ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల
- పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## పడతాం,లేస్తాం కానీ తలవంచం...

- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ ఓ చానల్ లో బిగ్ బ్రేకింగ్
- ఆగ్రహం వ్యక్తం చేసిన కేటీఆర్
- బీఆర్ఎస్ పార్టీపై పుకార్లు సృష్టించేవాళ్లకు ఇదే ఫైనల్ వార్నింగ్: కేటీఆర్
- తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిక



హైదరాబాద్, ఆగస్టు 7(ప్రజావినికిడి: బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నారంటూ ఓ వార్తా చానల్ లో బిగ్ బ్రేకింగ్ రావడం తెలిసిందే. దీనిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నిరాధార వార్తలు, పుకార్లు సృష్టిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పడతాం, లేస్తాం, తెలంగాణ కోసమే పోరాడతాం... కానీ తలవంచం... ఎప్పటికైనా, ఎన్నటికైనా జై తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

మిగతా 2లో.




## తెలంగాణ డ్రైవర్లూ...

### ఏపీ వారిపై మానవత్వం చూపండి : పవన్ కల్యాణ్ విజ్ఞప్తి

**హైదరాబాద్‌లో తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని ఏపీ డ్రైవర్ల ఫిర్యాదు**

2లో.

## నీట మునిగిన భద్రాద్రి



ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు

## తీర్పు రిజర్వు




హైదరాబాద్,ఆగస్టు 7(ప్రజావినికిడి: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింలపై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు పూర్తి కాగా తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలకు స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. తమ ఫిర్యాదును స్పీకర్ స్వీకరించలేదంటూ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, వివేకానంద్ కోర్టు తలుపు తట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడునెలల్లోపు స్పీకర్ అనర్హత వేటు వేయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు ఆదేశించే అధికారం లేదని అడ్వకేట్ జనరల్ వాదించారు.



## అసమగ్రంగా జివో 33 విడుదల

**లోకల్ తెలంగాణ విద్యార్థులకు తీరని నష్టం**
**అడ్డదిడ్డంగా సర్కార్ నిర్ణయాలతో ఆందోళన**
**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు**

# తెలంగాణ డ్రైవర్లూ...
## ఏపీ వారిపై మానవత్వం చూపండి

హైదరాబాద్,ఆగస్టు 7(ప్రజావినికిడి:
తెలంగాణ డ్రైవర్లూ... ఏపీ వారిపై మానవత్వం చూపండని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాజధాని గడువు తీరగానే హైదరాబాద్‌లో ఉండకూడదంటూ తెలంగాణవారు అడ్డుకుంటున్నట్లుగా తెలిసిందని, ఇది సరికాదన్నారు. ఇది రెండువేల కుటుంబాలకు సంబంధించిన అంశమన్నారు. ఏపీలో రాజధాని పనులు ప్రారంభం కాగానే ఇక్కడి డ్రైవర్లకు ఉపాధి మెరుగవుతుందని ఆకాంక్షించారు. అప్పటి వరకు సాటి ఏపీ డ్రైవర్లపై మానవతా దృక్పథంతో చూడాలని విజ్ఞప్తి చేశారు.పవన్ కల్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. ఆలిండియా పర్మిట్‌తో తెలంగాణ తాత్కాలిక పర్మిట్ తీసుకొని క్యాబ్‌లు నడుపుతున్న తమను తెలంగాణ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని పలువురు ఏపీ డ్రైవర్లు జనసేనాని దృష్టికి తీసుకువెళ్లారు.

జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసిందంటూ ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అర్జీని స్వీకరించిన పవన్ కల్యాణ్... తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**‘తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడుతానని పవన్ చెప్పారు’**

పవన్‌కు అర్జీ ఇచ్చిన అనంతరం ఓ క్యాబ్ డ్రైవర్ మాట్లాడుతూ... ఏపీ క్యాబ్ కనిపిస్తే తగలుబెట్టండని హైదరాబాద్‌లో అంటున్నారని, ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్స్‌ను శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చామని చెప్పారు. ఏపీకి చెందిన ఓ క్యాబ్ డ్రైవర్‌పై మ్యాన్ హ్యాండ్లింగ్ చేశారని, ఇందుకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీ ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారన్నారు. అమరావతి అభివృద్ధి జరిగితే తెలంగాణ వారికి కూడా ప్రయోజనం కలుగుతుంది కాబట్టి కాస్త ఓపిక పట్టాలని తెలంగాణవారికి ఆయన విజ్ఞప్తి చేశారన్నారు. పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారన్నారు.

# పడతాం,లేస్తాం
# కానీ తలవంచం...

(మొదటి పేజి తరువాయి)
“24 సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో, అంకితభావంతో తెలంగాణ కోసం పాటుపడుతున్నాం. వందలాదిమంది వినాశకారులకు, వేలాదిమంది తప్పుడు ప్రచారకర్తలకు, కుట్రలకు 24 ఏళ్లుగా ఎదురొడ్డి నిలిచాం. ఇప్పటికీ మేం నిలబడే ఉన్నాం. అవిశ్రాంతంగా పోరాడి... ప్రగతికి, ప్రతిష్ఠకు వెలుగు దివ్వెలా నిలిచే రాష్ట్రాన్ని నిర్మించాం. మనకు కూడా ఇలాంటి రాష్ట్రం కావాలి అని అందరూ అనుకునే విధంగా తెలంగాణను తీర్చిదిద్దాం. ఏ ఉనికి కోసం, ఏ భావోద్వేగం కోసం అయితే లక్షలాది హృదయాలు కొట్టుకున్నాయో... అది తెలంగాణ. ఇప్పుడు చెబుతున్నాం... కుట్రపూరితమైన అజెండాలతో, నిరాధారమైన, పుకార్లు వ్యాపింపజేసేవారికి ఇదే ఆఖరి హెచ్చరిక. బీఆర్‌ఎస్ కు వ్యతిరేకంగా మీరు సృష్టించిన తప్పుడు వార్తలకు సవరణగా ఒక ప్రకటన విడుదల చేయండి... లేదా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి. గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలకు సేవలందిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ ఇకపైనా అదే పంథా కొనసాగిస్తుంది. ఆధారాలు లేకుండా పుకార్లు ప్రచారం చేయడం ఇకనైనా ఆపండి” అంటూ కేటీఆర్ తన ట్వీట్ లో స్పష్టం చేశారు.

# పంద్రాగస్టున
# సీతారామ ప్రారంభం



భద్రాద్రిఆగస్టు 7ప్రజావినికిడి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారాం ప్రాజెక్ట్ ను ఈ నెల 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జలసౌధలో ఆయన నీటిపారుదల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇ. యన్. సి లు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఇ. యన్. సి కే.శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆ రోజు ఉదయం రాష్ట్ర రాజధానిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేరుకుంటారని ఆయన తెలిపారు.అక్కడే భోజనాలు పూర్తి చేసుకుని అనంతరం వైరాలో జరగనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని చెప్పారు. ప్రాజెక్ట్ రెండో పంప్ హౌస్ నుండి ఈ ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మొత్తం ఈ కార్యక్రమ పర్యవేక్షణకు గాను ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తిరిగి సాయంత్రం హైదరాబాద్ కు చేరుకుని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆనవాయితీగా ఏర్పాటు చేసే తేనీటి విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

## 235 మంది డాక్టర్ల నియామకానికి నోటిఫికేషన్




హైదరాబాద్ఆగస్టు 7ప్రజావినికిడి:
ఉస్మానియా, గాంధీ ఆసుపత్రిలలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను కాంట్రాక్ట్ ప్రాతిపదిక నియమించుకునేందుకు నోటిఫికేషన్ విడులైంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో వివిధ స్థాయిలలో 235 మంది వైద్యులను నియమించుకోనున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్ల నియామకాల కోసం నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈ నియామకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఈ నియామకాలు పారదర్శకంగా జరిగేలా హైదరాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌లు నోడల్ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

# మీ ఆశీర్వాదంతోనే
# డిప్యూటీ సీఎంను అయ్యా



### పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఆదిలాబాద్,ఆగస్టు 7(ప్రజావినికిడి:
ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు.

నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# అసమగ్రంగా జివో 33 విడుదల




హైదరాబాద్,ఆగస్టు 7ప్రజావినికిడి:
కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నాడని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మెడికల్ అడ్మిషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గుడ్డెద్దు చెనులో పడ్డట్టు ఉంది. రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ఆలోచన లేకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుంది. నిన్న మెడికల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ల పక్రియకు నోటిఫికేషన్ వచ్చింది. మన తెలంగాణ విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసే విధంగా ఆ నోటిఫికేషన్‌లో నిబంధనలు ఉన్నాయి. అంటే మన పిల్లలే మనకు స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉంది. కనీసం అధ్యయనం లేకుండా ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనలు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాల మీద జరిగింది. నియామకాలకు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం మన ఆకాంక్షలను నిజం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో 60 శాతం లోకల్, 40 శాతం నాన్ లోకల్ రిజర్వేషన్లు ఉండే. 70 శాతం లోకల్, 30 శాతం నాన్‌లోకల్‌గా కూడా నింపేవారు. కానీ కేసీఆర్ శ్రద్ధ పెట్టి ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ చేసి 95 శాతం లోకల్‌కు, 5 శాతం ఓపెన్ కోటాగా నిర్ణయించారు. జీవో నంబర్ 124.. 2018లో విడుదల చేశాం. దీని వల్ల రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల్లో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా రిజర్వేషన్లు సాధించాం. గతంలో 40 శాతం మంది పక్క రాష్ట్రం నుంచి వచ్చి ఓపెన్ కోటాలో ఉద్యోగాలు పొందేవారు. కానీ కేసీఆర్ రాష్ట్రపతి, ప్రధానిని కలిసి 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా సవరణలు చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. విద్యాలయాల్లో ప్రవేశాల విషయంలో కూడా మనం సవరణలు చేసుకోవాల్సి ఉండే. కానీ స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో పదేండ్ల పాటు పాత పద్ధతి యథావిధిగా కొనసాగుతుందని చెప్పారు. అంటే 15 శాతం ఓపెన్ కోటా ఉందో.. ఆంధ్రాలో తెలంగాణ విద్యార్థులు, తెలంగాణలో ఆంధ్రా విద్యార్థులు 15 శాతం ఓపెన్ కోటాలో వెళ్లొచ్చని రాష్ట్ర విభజన చట్టంలో చెప్పారు. కాబట్టి మార్చలేకపోయాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. డాక్టర్ కావాలని చాలా మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు కలలు కంటుంటారు. ఆ విధంగా చదివిస్తారు. అలాంటి పిల్లల భవిష్యత్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. 2014కు ముందు తెలంగాణలో మొత్తం 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే.. కేసీఆర్ వచ్చాక ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను 9వేలకు పెంచారు. ఈ ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. పెంచిన సీట్లు తెలంగాణ బిడ్డలకు దక్కేలా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. తెలంగాణలో 2014లో 20 మెడికల్ కాలేజీల్లో 2850 సీట్లు ఉండే. ఈ సీట్లలో 280 సీట్లు ఓపెన్ కోటాలో ఉండే. కానీ మేం బాగా ఆలోచించి తెలంగాణ వచ్చిన తర్వాత 20గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్యను 30 మెడికల్ కాలేజీలకు తీసుకెళ్లాం.

తెలంగాణ వచ్చిన నాటికి ఉన్న కాలేజీల్లో 15 శాతం ఓపెన్ కోటా పెడుతాం. మేం పెట్టిన కాలేజీల్లో మాత్రం ఓపెన్ కోటా ఇవ్వలేదు.. 100 శాతం మా పిల్లలకు సీట్లు ఇస్తామని చెప్పి జీవో తీసుకువచ్చాం.. దాంతో 520 సీట్లు తెలంగాణ పిల్లలకు అదనంగా దొరికాయి. గుడ్డిగా అదే జీవో ఫాలో అయితే కొత్త కాలేజీల్లో కూడా ఇతర రాష్ట్రాల వారు వచ్చేవారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న విద్యాలయాల్లో 15 శాతం కోటా ఉంటది.. కానీ తర్వాత ఏర్పడ్డ కాలేజీల్లో మా పిల్లలకు దక్కాలని జీవో సవరణ చేశాం అని హరీశ్‌రావు తెలిపారు.

ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లు ఉంటాయి. బీ కేటగిరిలో గతంలో దేశంలోని ఎక్కడి వారైనా చదివే అవకాశం ఉండేది. మేం పర్మిషన్ ఇచ్చిన కాలేజీల్లో ఇతరులు చదవడానికి వీల్లేకుండా బీ కేటగిరి సీట్లలో తెలంగాణ పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వాలని జీవో సవరించి వెసులుబాటు కల్పించాం. 24 మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లలో లోకల్ రిజర్వేషన్లు తేవడంతో 1071 సీట్లు దక్కాయి. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పెట్టిన కాలేజీల్లో 520 ఎంబీబీఎస్ సీట్లు, బీ కేటగిరిలో లోకల్ రిజర్వేషన్లతో 1071 సీట్లు దక్కాయి. తెలంగాణ పిల్లలు డాక్టర్లు కావాలి.. మన పిల్లలకు మేలు జరగాలనే తనపనతో ఈ పని చేశాం. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంబీబీఎస్ అడ్మిషన్లలో అనాలోచితంగా తెలంగాణ పిల్లలకు నష్టం జరిగేలా జీవో తీసుకొచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 2024 జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తి కావడంతో.. తెలంగాణ రాష్ట్రం స్థానికతను నిర్ధారించుకునేందుకు సొంత రూల్స్ ఫ్రేమ్ చేసుకునేందుకు అవకాశం దక్కింది. మన పిల్లలకు విద్యా ప్రవేశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. స్థానికతను నిర్ధారించేందుకు నియమ నిబంధనలు తయారు చేయాలి. కానీ అలాంటిదేమీ చేయకుండా.. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ అడ్మిషన్స్ కోసం జీవో నంబర్ 33 ఇచ్చింది. చివరి విద్యాసంవత్సరం నుంచి నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడ లోకల్ అని చెప్పారు. అంటే 9 నుంచి 12వ తరగతి వరకు ఎక్కడ చదివితే అది లోకల్ అని పేర్కొన్నారు. ఇది ఆల్రెడీ 1979 జీవోలో ఉంది. 2017 జీవోలో కూడా అదే ఉంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 33 అసమగ్రంగా ఉంది. ఈ జీవో కారణంగా మన తెలంగాణ బిడ్డలు.. స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 8 ఆగష్టు 2024







# గాజులరామారం సర్కిల్ లో పుట్టగొడుగుల్లా అక్రమ కట్టడాలు

లిటౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నా లేనట్టే.. లిఅనుమతులు ఒకలా... నిర్మాణాలు మరొకలా...
లిఅడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు..
లిమామూల్లు దండుకొని నోటీసులతో సరిపెడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ మున్సిపల్ గాజులరామారం సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి.. నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరించడంతో ఇష్టానుసారంగా అక్రమకట్టడాలను నిర్మిస్తున్నారు. పదుల సంఖ్యలో భారీ షెడ్లు, సెల్లార్లు, అక్రమ నిర్మాణాలు, అదనపు అంతస్తుల నిర్మాణాలు, కమర్షియల్ షట్టర్లు, విచ్చలవిడిగా నిర్మిస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో నిర్మాణానికి ఒక్కో రేటు నిర్ణయం కావడం... ఎవరి వాటా వారికి చేరడంతో స్థానికుల నుంచి ఫిర్యాదు వచ్చిన పలు పత్రికలలో వార్త కథనాలు వచ్చిన డోంట్ కేర్... అంటూ అధికార యంత్రాంగం కళ్ళు మూసుకుంటుంది. మున్సిపల్ చట్టాలను తూచా తప్పకుండా అనుసరించాల్సిన అధికారులే వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని చెప్పక తప్పదు.మాకు ముడుపులు అందితే చాలు ఎన్ని ఫిర్యాదులు వచ్చినా లెక్కచేయకుండా ఇటు కమిషనర్ అటు టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. సర్కిల్ పరిధిలోని ఎనిమిది డివిజన్లో అత్యధిక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న డివిజన్ ఏదైనా ఉందంటే అది గాజులరామారం సర్కిల్ అని చెప్పుకోవచ్చు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు కూల్చివేతలకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## పేద బ్రాహ్మణ విద్యార్థులకు శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ చేయూత



ప్రజావినికిడి,(ఎల్బీనగర్)ఆగస్ట్ 7, ముగ్గురు ఆడపిల్లల తండ్రి బ్రాహ్మణుడు మంచి మార్కులు వచ్చిన పిల్లలను చదివించే స్తోమత లేని విషయం తెలుసుకున్న శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆ తండ్రిని గుర్తించి వారి కుమార్తెకు మంచి మార్కులు సంపాదించిన ఆ అమ్మాయికి 20వేల రూపాయలు కాలేజీ ఫీజు నిమిత్తం అందజేయడం జరిగింది. ఆ చెక్కును అందుకున్న తండ్రి కన్నీరు పర్యంతమయ్యారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా తనకున్న ముగ్గురు పిల్లలను ఉన్నత విద్యావంతులను చేయాలని ఆ తండ్రి తపన చూసి ట్రస్ట్ సభ్యులు ప్రస్తుతానికి ఆ అమ్మాయికి 20వేల రూపాయలు చెక్కును కాలేజీ ఫీజు కొరకు తండ్రి గూడజయరాంకు అందజేయడం జరిగింది. తన కూతురి ఫీజు కొరకు 20.000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ సభ్యులందరికీ తాను కృతజ్ఞతా భావంతో వందనాలు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన ప్రజలు పలు సంక్షేమ సంఘాల నాయకులు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవతీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలు బస్తీలు, కాలనీల నుండి వచ్చిన ప్రజల నుండి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతులు స్వీకరించారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. బాచుపల్లి లోని పూజిత ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.దానికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించారు.పిపి నగర్ కు చెందిన పలువురు మహిళలు కాలనికి మహిళా భవనాన్ని, కమ్యూనిటీ హాల్ ని కేటాయించాలని మాజీ ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## రాజీవ్ గాంధీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమం..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కమిషనర్ రామకృష్ణారావు , కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ,ప్రజాప్రతినిధులతో కలిసి16వ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్స్ ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి,వెన్నెల పొదుపు సంఘం అమ్మ ఆదర్శ ఉచిత స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ కేంద్రం నిర్వాహకులకు,సభ్యులకు అభినందనలు తెలిపి,విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించి,విధిగా మొక్కలు నాటాలని,మరియు వాటిని పరిరక్షించాలని,మన పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని తెలియజేశారు. అనంతరంప్రజాప్రతినిధులతో,విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో పలు మొక్కలు నాటి,దోమల వలన కలిగే డెంగ్యూ,మలేరియా వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల పావని జగన్ యాదవ్,బాలాజీ నాయక్,కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,రాజమోహన్ రెడ్డి,నాగరాజ్ యాదవ్, బైండ్ల నగేశ్,తలారి సాయి ముదిరాజ్ ,కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్,సీనియర్ నాయకులు, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,రజిత



రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన భద్రాద్రి

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 7,ప్రజావినికిడి: జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం రాత్రి నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భద్రాచలంలోని రామాలయం పడమర మెట్ల వద్దకు వర్షపు నీరు చేరింది. ఆ ప్రాంతంలో సుమారు 35 దుకాణాలకు వరద నీరు చేరడంతో సామగ్రి మొత్తం వర్షపు నీటిలో తడిసిపోయింది. పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీ, అయ్యప్ప కాలనీ, కొత్త కాలనీలలోని పలు ఇళ్లు నీటమునిగాయి. రామాలయం ప్రాంతంలోకి భారీగా వరద నీరు చేరి అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్ పూర్తిగా జలమయం అయింది. దీంతో తెల్లవారుజాము నుంచి భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పంచాయతీ కార్యాలయం ప్రాంతంలో నీరు రోడ్ల పైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పాటు దుమ్ముగూడెం, చర్ల మండాలలోని పలుచోట్ల వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాత్రి నుండి పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. హరినాథ బాబా ఆలయం వద్ద కుంగిన కల్యాణ మండపంభద్రాచలంలోని హరినాథ బాబా ఆలయం వద్ద కొండపై కల్యాణ మండపం కుంగిపోయింది. మండపం కింద కొండను తవ్వడం వల్ల కుంగిపోయినట్లు సమాచారం. భారీ వర్షాల వల్ల కల్యాణ మండపం కిందకు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 1938లో హరినాథబాబా ఆలయం నిర్మించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మంత్రి తుమ్మల ఆరా తీశారు. ఆ ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. దీంతో హరినాథ బాబా ఆలయం కల్యాణ మండపాన్ని కలెక్టర్, ఇతర అధికారులు పరిశీలించారు. కొండ కింద ఉన్న ఇళ్లు దుకాణాల్లోని ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. మరోవైపు రామాలయం వద్ద అన్నదాన సత్రంలోకి వర్షపు నీరు చేరింది. దీంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తాయి. పడమర మెట్ల వద్ద వర్షపు నీట వల్ల నిలిచి ప్రయాణాలకు అంతరాయం కలిగింది.



# భారతదేశంలో చేనేత వృత్తిని కాపాడింది కాంగ్రెస్ పార్టీ

**ఐఎన్ టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..**

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
జగద్గిరిగుట్ట చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు గూడా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వస్త్రాలు లేని రోజుల్లో ప్రపంచానికి వస్త్రాలు అందించింది చేనేత కార్మికులని అన్నారు. బ్రిటిష్ ఎలిజబెత్ రాణి కి అగ్గిపెట్టెలో చీర బహుమతిగా ఇచ్చిన చరిత్ర భారతదేశమని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం వచ్చిన తర్వాత రోటీ కపడా మఖాన్ ఇందిరా గాంధీ విధానంతో చేనేత పరిశ్రమలను స్థాపించి కార్మికులకు ఉపాధి కల్పించింది గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం లో కేసీఆర్ చేనేత కార్మికులను మోసం చేసి సూరత్ నుంచి బతుకమ్మచీరలు తెచ్చి చేనేత కార్మికుల నోట్లో మట్టి కొట్టారని ప్రభుత్వం 250 కోట్లు చెల్లించకుండా ఎగో కొట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేనేత కార్మికులను ఆదుకుంటారని వారి బకాయినా వెంటనే విడుదల చేయాలని అర్జించారు. గీత నేత వృత్తి రక్షణ కాంగ్రెస్తోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పద్మశాలి సంఘం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు గోపాల్ కార్యనిర్వాక అధ్యక్షులుముని పెల్లి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి హరి నారాయణ,పెద్ది మల్లేశం పాలడుగు సత్యనారాయణ లక్ష్మీనారాయణ అమర్నాథ్ భోగ రాజేష్ ప్రభాకర్ జయ రాములు లక్ష్మీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల లో పాల్గొన్న కె.యం. ప్రతాప్



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 - చింతల్ డివిజన్ పరిధిలోని చింతల్ లో,శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ వారు నిర్వహించిన శ్రావణమాస బోనాల ఉత్సవాలకు వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిహెచ్ఎంసిపారిశుద్ధకార్మికులకుచీరలనుపంచిపెట్టారు.ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, శ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రజలందరిని చల్లగా చూడాలని,సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నక్క ప్రకాష్, ఉపాధ్యక్షులు ఏనుగుల బాలకృష్ణ,శాతూర్ మహేష్, ప్రధాన కార్యదర్శి పోతురాజు మహేందర్ కుమార్, కోశాధికారి ఊరడి మల్లికార్జున్, కార్యదర్శి కారింగుల నటరాజ్, సంయుక్త కార్యదర్శి నూనె సుధాకర్,ఉరడివెంకటేష్,ఏనుగులమధుబాబు,ఏనుగుల సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శులు అల్లం ప్రకాష్,నూనె నరసింహ,ఏనుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై హైకోర్టు తీర్పు హర్షణీయం..

**టీడబ్ల్యూజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కంతం సైదులు..**



ప్రజావినికిడి,(హైదరాబాద్),ఆగస్టు 7,
చిన్న పత్రికల్లో పని చేసే వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపు అక్రిడిటేషన్ కార్డుల జారీలో సవరణలు చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు పై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కంతం సైదులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రిడిటేషన్ జారీ చేయు విధానంలో గత ప్రభుత్వం విధించిన ఏ బి సి డి (గ్రేడ్) నిబంధనల వలన చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు అన్యాయం జరిగిందని, చిన్న పెద్ద పత్రిక తేడా లేకుండా వర్కింగ్ జర్నలిస్టులుగా చేస్తున్న వారందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. జీవో నెంబర్ 239 షెడ్యూల్ ఇ లోని నిబంధనలను హైకోర్టు కొట్టు వేయడం మంచి పరిణామం అన్నారు. దీంతో చిన్న,పెద్ద పత్రిక తేడా లేకుండా జర్నలిస్టులందరికి న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు మీలా శ్రవణ్ కుమార్ గుప్తా తీగల సైదులు లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం మొదలుకొని తెలంగాణ ఉద్యమం వరకు చేనేత కార్మికుల భాగస్వామ్యం మరువలేనిదన్నారు. చేనేత కార్మికుల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో పల్ల దత్తాత్రేయ, మల్లేష్గౌడ్, రాజేష్,గణేష్ ,ప్రభాకర్,శివ,జయరాం, రాజు,శ్రీనివాస్ రవీందర్, రామరాజు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ వేడుకలకు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డికి ఆహ్వానం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 10న నిజాంపేట్ శ్రీశ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మండపం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించిన ఆలయ కమిటీ చైర్మన్,డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,వైస్ చైర్మన్లు రాజమోహన్ రెడ్డి, బైండ్ల నగేశ్,జనరల్ సెక్రటరీ నాగరాజ్ యాదవ్,జాయింట్ సెక్రటరీ తలారి సాయి ముదిరాజ్,సభ్యులు లక్ష్మారెడ్డి,ఇతర ముఖ్యులు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం..



ప్రజవినికిడి,(కుత్బుల్లాపూర్):
జీడిమెట్ల బస్ స్టాప్ నుండి గాజులరామారం వెళ్లే దారిలో కారుని తప్పించపోయి అదుపుతప్పి కింద పడిపోయిన టూవీలర్ వాహనదారుడు స్వల్ప గాయాలు.

# విద్యార్థులకు అండగా నేను ఉంటా..

**కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి..**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సూరారం కాలనీ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ సహాయంతో విద్యార్థులకు బస్ పాస్ లను సురేష్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.సుభాష్ నగర్ డివిజన్ లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే బస్ పాస్ ఫీజ్ కట్టుకోలేని నిరుపేద విద్యార్థులకు కార్పొరేటర్ తన స్వంత నిధులతో బస్ పాస్ ఫీజు ఆర్టీసీ వారికి కట్టి విద్యార్థుల పట్ల మానవత్వాన్ని చాటుకున్నారు.అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి కార్పొరేటర్ ని ప్రశంసించారు.అనంతరం సురేష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ,డివిజన్ లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే బస్ పాస్ ఫీజ్ కట్టుకోలేని నిరుపేద విద్యార్థులందరికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయనీ ప్రతీ ఒక్కరూ కష్టపడి చదవాలని విద్య బోధించే ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఉన్నతంగా విద్యను అభ్యసించి మంచిగా చదివి ర్యాంకులు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా నాయకురాలు అనిత,స్కూల్ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు సుభాష్ రెడ్డి వాసు, విజయ్, రాజు గౌడ్, యూత్ అధ్యక్షులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డికి ఆహ్వానం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
బాచుపల్లి గ్రామ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి ముఖ్య అతిధిగా హాజరు కావాలని బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ని ఆహ్వానించిన బాచుపల్లి మాజీ సర్పంచ్, కౌన్సిలర్ ఆగం పాండు ఆలయ కమిటీ సభ్యులు.తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజానికి బిత్తిరి సత్తి క్షమాపణలు చెప్పాలి..

**శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ డిమాండ్...**




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
యావత్ హిందూ ప్రజానీకం ఎంతో పరమ పవిత్రంగా భావించే భగవద్గీత శ్లోకాలను బిత్తిరి సత్తి అలియాస్ రవికుమార్ బిళ్ళ గీత పేరుతో సోషల్ మీడియా వేదికగా ఆలపించిన శ్లోకాలు భగవద్గీత శ్లోకాలను కించపరిచేలా ఉన్నాయని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో సనాతన ధర్మమన్నా... హిందూ సంస్కృతి సాంప్రదాయాలన్నా ప్రతి ఒక్కరికి చులకనగా మారిపోయావని, హిందూమతాన్ని, సనాతన ధర్మాన్ని అవహేళపరిచినా హిందువులు పెద్దగా పట్టించుకోరని ఎవరికి వారు ఇష్టం వచ్చినట్టుగా సనాతన ధర్మాన్ని, మన పండుగలు, దేవుళ్ళను, మన పవిత్ర గ్రంథాలను, అందులో శ్లోకాలను ఇష్టం వచ్చిన రీతిలో అవమానపరుస్తూ అవహేళన పరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇటీవల అనగా మంగళవారం రోజున సోషల్ మీడియా వేదికగా బిత్తిరి సత్తి బిల్ల గీత పేరుతో ఆలపించిన శ్లోకాలు భగవద్గీత శ్లోకాలను కించపరిచే విధంగా ఉన్నాయని, ఇవి ఎందరో హిందువుల మనోభావాలను దెబ్బతీసిన విధంగా ఉన్నందున బిత్తిరి సత్తి యావత్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిత్తిరి సత్తి హిందువుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# పక్కకు మార్చనున్న అంబర్ పేట బొడ్రాయి



ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్పేట దేవస్థాన సమితి ఆధ్వర్యంలో అంబర్పేట బొడ్రాయిని పక్కకు మార్చనున్నట్టు అంబర్ పేట దేవస్థాన సమితి వారు తెలిపారు.గత నెలలో ఆషాఢ మాసం బోనాల పండుగలో అమ్మవారు రంగం కార్యక్రమం భవిష్యవాణిలో వివరించారని పేర్కొన్నారు. గాంధీ బొమ్మ వద్ద ఉన్న బొడ్రాయిని అంబర్పేట దేవస్థాన సమితి ప్రతినిధులు, బొడ్రాయికి సంబంధించిన బైండ్ల పూజారి నాగేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అంబర్పేట దేవస్థాన సమితి చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అంబర్పేటలో ఫ్లై ఓవర్ నిర్మాణం వలన బొడ్రాయి రోడ్డు మధ్యలోకి రావడం జరిగిందన్నారు. బొడ్రాయి ఉన్న ప్రదేశం బహిరంగంగా ఉండాలన్నారు. అంతేగాకుండా బొడ్రాయి పైన సూర్యకిరణాలు, వర్షం పడాలని శాస్త్ర వేదోక్తి ఉందన్నారు. కావున బొడ్రాయిని ఉన్న స్థలం నుండి పక్కన ఉన్న మరో స్థలానికి మార్చడం జరుగుతుందని తెలిపారు.దీనికి ప్రతి ఒక్కరూ, అంబర్ పేట నివాసులు సహకరించాలని దేవస్థానం వారు అభిలాషించారు. కార్యక్రమంలో అంబర్పేట దేవస్థాన సేవా సమితి వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్,అధ్యక్షులు వై. శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, బొడ్రాయి పునః నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ బంజారా గిరిధర్ గౌడ్,కమిటీ ప్రతి నిధులు పంజాల మహేందర్ గౌడ్,మోర భోజరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి తల్లిదండ్రులు కరాటను ప్రోత్సహించాలి :మాస్టర్ సుదర్శన్

ప్రజావినికిడి,( హయత్ నగర్): హయత్ నగర్ డివిజన్ మార్షల్ ఆర్ట్స్ తో శిక్షణ పొందే చిన్నారులు క్రమశిక్షణతో మెలగటంతో పాటు ఇతరులతో ఎలా మెలగాలి అన్న విషయంలో అవగాహన కలుగుతుంది ముఖ్యంగా ఆడపిల్లలు కరాట నేర్చుకోవడం వల్ల ఆకతాయిల ఎదుర్కొనేందుకు ఎంతో ఉపయోగపడుతుంది చిన్నారులు కరాట నేర్చుకోవడం వల్ల ఆత్మగౌరవం ఆత్మవిశ్వాసం పెరుగుతుంది ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది శరీరం మెదడు చురుగ్గా ఉంచడంలో దోహదం చేస్తుంది ప్రతి తల్లిదండ్రులు కరాట ను ప్రోత్సహించాలని కరాట మాస్టర్ సుదర్శన్ అన్నారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యం

**రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినజూకల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



ప్రజావినికిడి, (శంషాబాద్),ఆగస్టు 08:కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలం జూకల్ నుండి రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ సమక్షంలో నీరటి రాజు ముదిరాజ్ కొడగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జూకల్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది జూకల్ మాజీ సర్పంచ్ లు పోరెడ్డి శ్రీనివాస్ రేడ్డి, కోడూరు నర్సమ్మ, మాజీ ఎంపీటీసీ కోడూరు ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ లు మన్నే మల్లా రేడ్డి,దొడ్డి హంసమ్మ కుమార్ మాజీ వార్డ్ మెంబర్ రమేష్ పి సిద్దులు, కోడూరు పండు, పవన్ కోడూరు శేఖర్,మాజీ కో ఆప్షన్ నెంబర్ బండారి శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకులు కోడూరు సత్యానందం, పగడాల నరేష్ గౌడ్,జర్కి శ్రీకాంత్ శగాపురం నర్సింహా, బండారి అశోక్,చాకలి బిక్షపతి,కమ్మరి రాఘవేందర్ చారీ, రాలబండి సుమన్ గౌడ్, బైండ్ల ఇస్తారు, చాకలి అశోక్, కోడూరి శ్రీనివాస్,యువ నాయకులు బండారి శివకుమార్, తోక ప్రసాద్ గౌడ్,కత్తుల మధు,కత్తుల లింగం, కత్తుల సంపత్, కమ్మరి రాఘవేందర్ చారి, పెదేటి సుధాకర్, జర్కి నవీన్, కోడూరు నవీన్,జర్కి నిరాజ్, గుమ్మడి యశ్వంత్ రెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## రాష్ట్రంలో, దేశంలో అయినా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

**రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్.. మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్**





ప్రజావినికిడి (శంషాబాద్): ఆగస్టు 08, రాష్ట్రంలో, దేశంలో అయినా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలం చౌదర్ గూడ నుండి రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ సమక్షంలో నీరటి రాజు ముదిరాజ్, కొడగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్, తాళ్ల శ్రీనివాస్ బృందం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బక్క ప్రేమ్ కుమార్,తాళ్ల నరేష్ గౌడ్,కమ్మదనం వినోద్ గౌడ్, బక్క సుధాకర్,మన్నె కరుణాకర్,అనంతుల సిద్ధులు,మన్నె సుధాకర్,చాకలి శ్రీనివాస్, సోమనిగుర్తి రాజకుమార్, ముచ్చింతల నరసింహ, కటికల భాను చందర్ , బన్నీ,నానాజీపురం సాయి,ముచ్చింతల విగ్నేష్,కృష్ణంరాజు, వినయ్,నిచెల్ తదితరులు పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరడం జరిగింది.

## ప్రైవేటు స్కూళ్లలో పేద విద్యార్థులకు 25% సీట్లు ఇవ్వండి

**తెలంగాణ సహా 4 రాష్ట్రాలు ఆర్‌టీఈ నిబంధన అమలు చేయడం లేదు: కేంద్రం**

న్యూఢిల్లీ/ఆగస్టు 7ప్రజావినికిడి:
ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూళ్లలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) కింద తప్పనిసరిగా పాటించాల్సిన ఈ నిబంధనను తెలంగాణ, పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అమలు చేయడంలేదని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి రాజ్యసభలో వెల్లడించారు. బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో భాగంగా కాంగ్రెస్ సభ్యుడు ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు సమాధానమిచ్చారు.ఇదే అంశంపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కనీసం 12వ తరగతి దాకా తప్పక చదువుకునే అవకాశాన్ని విద్యాహక్కు చట్టం కల్పిస్తుందని, ఇది ఉమ్మడి జాబితాలోని అంశమే అయినా.. దీనిని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఎక్కువగా ఉంటుందని అన్నారు. కాగా, ప్రైవేటు స్కూళ్లలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్ల అంశంపై కేంద్రంతో సంప్రదింపులు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు ప్రయత్నించినా స్పందన రాలేదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.ఆర్‌టీఈ నిబంధన ప్రకారం.. ప్రతి కిలోమీటరుకు ఒక పాఠశాల ఉండాలని, ఈ పరిధిలో ప్రభుత్వ పాఠశాల లేనిచోట ప్రైవేటు స్కూల్‌లో 25 శాతం మంది విద్యార్థులను చేర్పించి.. వారి ఫీజును రాష్ట్ర ప్రభుత్వమే ఆయా యాజమాన్యాలకు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే ఈ మొత్తం ఫీజులో 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే, 60 శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ వాటాను తిరిగి రాష్ట్రానికి చెల్లించే అంశంపై కేంద్రానికి పలుమార్లు లేఖలు రాసినా స్పందించలేదని, 2010 నుంచి అంశంపై చర్చ జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. దీనికితోడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాల్సిన అవసరం లేదన్న అభిప్రాయంతో సర్కారు ఉందని అంటున్నారు.

## కంటెంట్ క్రియేటర్లపై నియంత్రణ!

న్యూఢిల్లీ, ఆగస్టు 7ప్రజావినికిడి:
ఆన్‌లైన్ ద్వారా వార్తలు, వర్తమాన అంశాలను ప్రసారం చేసే, కంటెంట్‌ను తయారుచేసే కంటెంట్ క్రియేటర్లు ఇక కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి రానున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ప్రసార సేవల(నియంత్రణ) చట్టంలో పలు నిబంధనలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ చట్టం కోసం ముసాయిదాను తయారుచేసి 2023 నవంబరులో ప్రజాభిప్రాయ సేకరణకు విడుదల చేసింది. అయితే, ఇటీవల ఈ ముసాయిదాలో కొన్ని మార్పులు చేసింది. ఈ ముసాయిదా ప్రకారం.. సోషల్ మీడియా అకౌంట్లు, ఆన్‌లైన్ వీడియో క్రియేటర్లకు సైతం ఈ చట్టం వర్తించనుంది.కొత్త ముసాయిదాలో 'డిజిటల్ న్యూస్ బ్రాడ్‌కాస్టర్' లేదా 'వార్తలు, వర్తమాన అంశాల కంటెంట్ ప్రచురణకర్త' అనే కొత్త క్యాటగిరీని కేంద్రం చేర్చింది. వ్యవస్థీకృత వ్యాపారం, వృత్తిపరంగా, వాణిజ్య కార్యకలాపాల్లో భాగంగా ఆన్‌లైన్ పత్రిక, వార్తల పోర్టల్, వెబ్‌సైట్, సోషల్ మీడియా వేదికలు, ఇంకా ఇలాంటి ఇతర మాధ్యమాల ద్వారా వార్తలు, వర్తమాన అంశాలను ప్రసారం చేసే వ్యక్తి లేదా సంస్థను 'డిజిటల్ న్యూస్ బ్రాడ్‌కాస్టర్'గా పేర్కొన్నది.ఈ ముసాయిదా ప్రకారం డిజిటల్ న్యూస్ బ్రాడ్‌కాస్టర్ క్యాటగిరిలో ఉండే వారు.. వారి గురించి, వారి సంస్థ గురించి, తయారుచేసే కంటెంట్ గురించి కేంద్ర ప్రసార శాఖకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అంతేకాదు, వీరు సొంతంగా, తమ ఖర్చులతో కంటెంట్ ఎవాల్యువేషన్ కమిటీ(సీఈసీ)లను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కమిటీలో మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు తదితర విభిన్న సమూహాలపై జ్ఞానం ఉన్న వారు ఉండేలా చూసుకోవాలి. ఈ కమిటీల్లో ఉండే సభ్యుల పేర్లను కూడా కేంద్రానికి ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో ప్రటించారు. అయితే, వేగంగానే ఈ చట్టం చేసే దిశగా కేంద్రం ప్రయత్నిస్తున్నది. జూన్ 4 నుంచి ఇప్పటివరకు కొత్త ముసాయిదాపై పరిశ్రమ నిపుణులు, భాగస్వామ్యపక్షాలతో కనీసం ఆరు సమావేశాలు జరిపిందని సమాచారం.



**ఇర్వింగ్ లోని "మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా"లో**

## జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంతరెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
అమెరికాలోని టెక్సాస్ లో మహాత్ముడికి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, అలాగే సహచర మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి టెక్సాస్ నగరంలోని, ఇర్వింగ్ లోని "మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా"లో జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులు అర్పించిన రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## భూషణ్ పటేల్ వారి ఆధ్వర్యంలో చేనేత వారికి మొగ్గపై సన్మానం..



ప్రజవినికిడి,(షాద్ నగర్) చేనేత జాతీయ దినోత్సవ సందర్భంగా షాద్నగర్ మున్సిపాలిటీ బిజెపి శాఖ అధ్యక్షులు భూషణ్ పటేల్ వారి ఆధ్వర్యంలో చేనేత వృత్తి చేస్తున్న పాపిరెడ్డి గూడ పద్మశాలి కోట నారాయణకి శ్రీగూడశేఖర్కి చేనేత వృత్తి మొగ్గపై సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్చలం రాము బాల్ రెడ్డి (బిజెపి జనరల్ %ంవ౩% /లీగల్ సెల్ శ్యాంసుందర్ గారుజనరిక్ మెడికల్ స్టార్ బిక్షపతి గారు పాల్గొని దేశానికి చేనేత వృత్తి ఆదర్శంగా నిలపాలని ప్రతి మనిషికి చేనేత బట్టలు కూ డా చాలా అవసరమని అధ్యక్షులు శ్రీహరిభూషన్ తెలియ చేశారు. ఎప్పటికీ వారినీ ఆదర్శం గా తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. షాద్నగర్ పద్మశాలి చేనేత ప్రముఖుల అందరికీ చేనేత దినోత్సవ సందర్భంగా భిక్షపతి గోపాల్ నారాయణ బిజెపి శాఖ అధ్యక్షులు తరఫున సభ్యులందరూ ధన్యవాదాలు తెలియజేశారు చేనేత వృత్తిని కాపాడుదాం దేశాన్ని రక్షిద్దాం అనే నినాదం లీగల్ శ్యాంసుందర్ తెలియజేశారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సత్కారం..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని షాద్ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సంఘం భవణంలో అధ్యక్షులు కోట జనార్ధన్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత కార్మికులు నిరదవెల్లి పాలది భాస్కర్, గుండాల శేఖర్, ఎంగలి ఆంజనేయులు లకు శాలువాలతో సత్కరించి స్వీట్లు అందించారు. అధ్యక్షులు కోట జనార్ధన్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట జరుపుకోవడం మన పద్మశాలీయులకే గర్వకారణం అదే విధంగా భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి,స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. అని చేనేత గురించి గొప్పగా తెలిపారు. కార్యక్రమంలో పాలాది నరహరి,బిజ్జుల చిన్నయ్య,సంకూరి బుచ్చయ్య,పానుగంటి అంజయ్య, కోట విశ్వనాథం,బాస రాజేందర్, చెన్న బాలరాజ్,భువనగిరి భాస్కర్,గడ్డమీది జంగయ్య,ఇశ్నగారి అంజయ్య, చెరుకు రాములు, అడ్డేట్ల రాజు, ఇశ్నగారి హరికుమార్, పాలది శివ,దాస రమేష్, వర్కల బాలకృష్ణ, సాక రాములు,కోట పాండురంగం,ర్వ రమేష్, చిక్క మల్లేష్, ఎర్రవల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ ఆగస్టు 7ప్రజావినికిడి:
రియల్ ఎస్టేట్‌పై ఇటీవలే ప్రవేశపెట్టిన నూతన మూలధన లాభాల పన్నును ప్రభుత్వం సడలించిన తరువాత ఆర్థిక బిల్లు 2024ను లోక్‌సభ బుధవారం ఆమోదించింది. ఈ సడలింపు వల్ల పన్ను చెల్లింపుదారులు కొత్త తక్కువ పన్ను రేటుకు మారడానికి లేదా ఇండెక్సేషన్ ప్రయోజనంతో అధిక రేటు గల పాత పన్ను విధానంతో కొనసాగడానికి అవకాశం ఉంటుంది. ఇండెక్సేషన్ ప్రయోజనం లేకుండానే రియల్ ఎస్టేట్‌పై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్‌టిసిజి)ని 20 శాతం నుంచి 12 శాతానికి తగ్గించేందుకు తన 2024-25 బడ్జెట్‌లో ప్రతిపాదించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆప్షన్ ఇచ్చేందుకు బిల్లుకు సవరణ ప్రవేశపెట్టారు. ద్రవ్యోల్బణానికి సర్దుబాటు చేసుకున్న తరువాత ఆస్తి ధరకు రావడానికి పన్ను చెల్లింపుదారులకు ఇండెక్సేషన్ ప్రయోజనం వీలు కల్పిస్తుంది. పన్ను విధింపును పెంచినందుకు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులకు ప్రోత్సాహకాలు లేనందుకు కొత్త నిబంధన విమర్శలకు గురైన తరువాత ఈ సవరణ చోటు చేసుకుంది.బిల్లులో తీసుకువచ్చిన ప్రధాన సవరణ జూలై 23కు ముందు కొన్న ఆస్తుల విక్రయంపై ఇండెక్సేషన్ ప్రయోజనం పునరుద్ధరణకు సంబంధించినది. ఇప్పుడు జూలై 23కు ముందు ఇళ్లు కొనుగోలు చేసిన వ్యక్తులు



లేదాహెచ్‌యుఎఫ్‌లు ఇండెక్సేషన్ లేకుండా 12.5 శాతం రేటుకు కొత్త పన్ను కింద ఎల్‌టిసిజి పన్ను చెల్లింపును ఎంచుకోవచ్చు లేదా ఇండెక్సేషన్ ప్రయోజనం పొందుతూ 20 శాతం పన్ను చెల్లించవచ్చు. దిగువ సభ మూజువాణి వోటుతో 45 అధికారిక సవరణలతో బిల్లును ఆమోదించింది. 2024 ఆర్థిక బిల్లు ఇప్పుడు చర్చ కోసం రాజ్యసభకు వెళుతుంది. అయితే, రాజ్యాంగం ప్రకారం మనీ బిల్లును తిరస్కరించే అధికారం ఎగువ సభకు ఉండదు. అది అటువంటి బిల్లులను తిప్పిపంపడం మాత్రమే చేయగలదు. ఒకవేళ రాజ్యసభ నిర్దేశిత 14 రోజులలోగా అలా చేయనట్లయితే, బిల్లుకు ఆమోదముద్ర లభించినట్లుగా పరిగణిస్తారు. 2025 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనల లక్ష్యం పెట్టుబడులను ప్రోత్సహించడం, మధ్య తరగతికి లబ్ధి చేకూర్చడం అని కూడా సీతారామన్ చెప్పారు.లిస్ట్ అయిన ఈక్విటీలు, బాండ్లలో దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను మినహాయింపు పరిమితిని రూ. 1 లక్ష నుంచి రూ. 1.25 లక్షలకు పెంచడం స్టాక్ మార్కెట్లలో మదుపు చేసే మధ్య తరగతికి లబ్ధి చేకూరుస్తుందని ఆమె తెలిపారు. మోడీ ప్రభుత్వం పన్నులను మరీ ఎక్కువగా పెంచకుండా సరళీకృత పన్ను వ్యవస్థను తీసుకువచ్చిందని, పన్ను పాటింపును తేలిక చేసిందని ఆమె చెప్పారు. వివిధ సరకులపై కస్టమ్స్ సుంకం తగ్గింపు వాణిజ్యాన్ని, పెట్టుబడులను ప్రోత్సహిస్తుందని, ఉపాధి కల్పనకు దోహదం చేస్తుందని సీతారామన్ తెలిపారు. ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని తొలగించాలన్న డిమాండ్లకు సీతారామన్ స్పందిస్తూ, వసూలైన జిఎస్‌టిలో 75 శాతం రాష్ట్రాలకు వెళుతుందని తెలియజేశారు. ఆరోగ్య బీమా (ప్రీమియం)పై 18 శాతం జిఎస్‌టి విధింపునకు ముందు అన్ని రాష్ట్రాలు బీమా ప్రీమియంలపై పన్ను విధిస్తుండేవని, జిఎస్‌టిని ప్రవేశపెట్టిన తరువాత ఆ పన్ను ఆటోమేటిక్‌గా జిఎస్‌టిలో కలిసిపోయిందని సీతారామన్ చెప్పారు.



# వయనాడ్ బాధితులకు ప్రభాస్ 2కోట్ల విరాళం


కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార - విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.

# అఖిల్ అక్కినేనికి కలసిరాని కాలం

ఓ మంచి సినిమా కోసం తండ్రి నాగ్ యత్నాలు

హీరోగా అఖిల్ అక్కినేనికి కలిసి రావడం లేదు. చిన్నప్పుడు చేసిన 'సిసింద్రీ', గెస్ట్ అప్పీరియెన్స్ ఇచ్చి 'మనం' మినహా.. అఖిల్‌కు చెప్పుకోవడానికి సరైన హిట్ ఇంత వరకు పడలేదనే చెప్పుకోవాలి. ఎలాగైనా అఖిల్‌కి ఓ బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని తండ్రి నాగార్జున చేయని ప్రయత్నాలు లేవు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కి, ఎన్నో అంచనాల నడుమ విడుదలైన 'ఏజెంట్' మూవీ కూడా అఖిల్‌కు సక్సెస్‌ని ఇవ్వలేకపోయింది. ఆ సినిమా వచ్చి సంవత్సరం పూర్తయినా.. ఇంత వరకు అఖిల్ తర్వాత సినిమాకు సంబంధించి ఎటువంటి ప్రకటనా రాలేదంటే.. అఖిల్ విషయంలో అక్కినేని ఫ్యామిలీ ఎంత డైలామాలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

అసలు అఖిల్ కు ఎలాంటి సినిమా పడాలి? అఖిల్‌ని ఎలా ప్రేక్షకులలో నిలబెట్టాలి? అనే ఆలోచనలో ఉన్న అక్కినేని ఫ్యామిలీ.. చివరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అఖిల్ చేయబోయే తదుపరి సినిమా కోసం.. కింగ్ నాగార్జునతో పాటు యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా రంగంలోకి దిగబోతున్నట్లుగా టాలీవుడ్‌లో టాక్ వినబడుతోంది. నాగార్జున, నాగచైతన్యలు.. అఖిల్ తదుపరి సినిమాను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి అనౌన్స్‌మెంట్ రానుందనేలా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినబడుతున్నాయి. వాస్తవానికి 'ఏజెంట్' తర్వాత అఖిల్ చేయబోయే సినిమా యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఉంటుందనేలా ఏడాది కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది కానీ.. ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళుతున్నట్లుగా అయితే ఎటువంటి అప్డేట్ ఇంత వరకు రాలేదు. ఆ ప్రాజెక్ట్ సంగతి ఏమోగానీ.. ఇప్పుడు ఓ యువ దర్శకుడు చెప్పిన స్టోరీ నచ్చటంతో అఖిల్‌తో సినిమా చేసేందుకు నాగార్జునతో పాటు, నాగ చైతన్య కూడా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. కిరణ్ అబ్బవరంతో 'వినరో భాగ్యము విష్ణు కథ' వంటి హిట్టు సినిమా తీసిన మురళీ కిషోర్ చెప్పిన కథ నచ్చడంతో.. అఖిల్ నెక్ట్స్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా ఉండబోతుందని, ఈ సినిమాకు 'లెనిన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. అంతా సెట్టయితే.. అన్నపూర్ణ స్టూడియోస్‌కు అనుబంధంగా మనం ఎంటర్‌ప్రైజెస్ అనే బ్యానర్‌లో ఈ సినిమాను నాగార్జున, చైతన్య నిర్మించాలని చూస్తున్నారని టాక్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## తమిళ బ్లాక్ బ్లస్టర్ సూపర్ డీలక్స్ 9న విడుదల




కోలీవుడ్‌లో ఎప్పుడో విడుదలై ఘన విజయం సాధించిన మాస్టర్ పీస్ చిత్రం.. ఇన్నాళ్ల తర్వాత తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, 'పుష్ప' ఫేమ్ ఫహద్ ఫాసిల్ , సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన మాస్టర్ పీస్ చిత్రం 'సూపర్ డీలక్స్'. ఈ సినిమా తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడీ మూవీ ఆగస్ట్ 9న తెలుగులో గ్రాండ్ రిలీజ్ సిద్ధమైంది. విజయ్ సేతుపతిలోని విలక్షణతను చాటిన ఈ సినిమా తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. ఆయన చేసిన పాత్రకుగానూ ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను, క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమా ఇప్పుడు తెలుగులోనూ ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఆగస్ట్ 9న టాలీవుడ్‌లో పలు సినిమాలు రిలీజ్‌కు ఉన్నప్పటికీ.. 400కి పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

## దేశాన్ని ఊపేసిన ఘటనలో తమన్నా!

వాస్తవ సంఘటనల్లో నటించే ఛాన్స్ ఎప్పుడో? గానీ రాదు. అందులోనూ మహిళా నటులకు అలాంటి అవకాశాలు చాలా రేర్ గా వస్తాయి. వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకుని సక్సెస్ అవ్వడమే. ప్రస్తుతం అలాంటి ఓ ఘటనలో అనుష్క శెట్టి మెయిన్ లో లీడ్లో క్రిష్ ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇది దేశాన్ని కుదిపేసిన సంఘటన అని అంటున్నారు. ఇప్పటి వరకూ ఎక్కువగా భాగం ఒరిస్సాలో జరగడం విశేషం. దీంతో ఆరాష్ట్రానికి సంబంధించిన ఘటనగా ఊహాగానాలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా మిల్కీ బ్యూటీ తమన్నా కూడా అలాంటి ఘటనతోనే ఓ సిరీస్ చేస్తున్నట్లు వెలుగులోకి వస్తోంది. ఈ చిత్రాన్ని నిర్మించడానికి బాలీవుడ్ బడా నిర్మాత కరణ్ జోహార్ ముందుకు రావడం విశేషం. ఆయనతో కలిసి ప్రీతీ సీమోస్ నిర్మిస్తున్నారు. ఈ విషయాన్నిప్రీతీ ఇన్ స్టా వేదికగా రివీల్ చేసింది. గతంలో తమన్నా-ప్రీతీ కాంబినేషన్ లో ఆఖరి సచ్ అనే ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ ఒకటొచ్చింది. అది మంచి విజయం సాధించింది. విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ నేపథ్యంలో మరోసారి ఆ జోడీ చేతలు కలిపింది. దేశమంతా ఉలిక్కి పడే ఘటనతో వస్తున్నామంటూ విషయం రివీల్ చేసింది. ఇందులో తమన్నా న్యాయవాది పాత్ర పోషిస్తుందని సమాచారం. ఇలాంటి పాత్రలో తమన్నా ఇంతవరకూ నటించలేదు. గ్లామర్ పాత్రల్లోనే హైలైట్ అయింది. కొన్ని వైవిధ్యమైన పాత్రలు పోషించింది. కానీ నల్లకోటు వేసుకుని న్యాయం కోసం వాధించే అవకాశం రాలేదు. కరణ్ -ప్రీతీ ఛాన్స్ తో అది సాధ్యమైంది. మరి తమన్నా లో సిసలైన నటిని తట్టి లేపాల్సిన సమయం అసన్నమైంది. తమన్నా అంటే గ్లామర్ పాత్రలు...హాట్ అప్పిరియన్స్, ఐటం పాటలే గుర్తొస్తాయి. అందుకు పూర్తి భిన్నమైన పాత్ర ఇప్పుడు పోషిస్తుంది. తమన్నా వెయిట్ పెంచే రోల్ ఇది అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. ప్రస్తుతం తమన్నా %-%ఓదెల-2%-% లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.



## ఆనందోబ్రహ్మకు సీక్వెల్




తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు సీక్వెల్స్‌కు, ఫ్రాంఛైజీలకు మంచి సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం తెలుగులో పలు సీక్వెల్స్ సెట్స్ మీద వున్నాయి. ఇందులో ఈ భాగంగానే తాప్సీ కథానాయికగా నటించిన విజయవంతమైన హారర్ కామెడీ థ్రిల్లర్ ఆనందో బ్రహ్మకు సీక్వెల్ రాబోతుంది. ఇంతకు ముందు ఆనందో బ్రహ్మ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాత మహి.వి.రాఘవ ఈ సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు.ప్రస్తుతం ఆనందో బ్రహ్మకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ మొదలయ్యాయి. అయితే ఈ చిత్రం మొదటిభాగంలో నటించిన కథానాయిక తాప్సీని ఒప్పించే పనిలో వున్నాడు మహి. ఈ సీక్వెల్ కోసం ఆమెను సంప్రదించి ఒప్పించినట్లు తెలిసింది. అంతేకాదు ఈ సినిమలో ఓ యంగ్‌హీరో కూడా ముఖ్యపాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని చేయాలనే ఆలోచనలో వున్నారు దర్శక నిర్మాతలు. ఆనందో బ్రహ్మను తమిళంలో పెట్రోమాక్స్‌గా రిమేక్ చేయగా.. ఇందులో తమన్నా కథానాయికగా నటించింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at
Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745, E mail id : ashok.laghs123@gmail.com, Cell. No: 8978701613